# శ్రీ రామచంద్రా వర్శిటీలో కోహార్ట్ స్టడీ సెంటర్

## ప్రారంభించిన స్టాలిన్

చెన్నై, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

చెన్నై, పోరూరులో గల శ్రీరామచంద్రా యూనివర్శిటీలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి , కార్డియాలజీ పాపులేషన్ రీసెర్చ్ ప్రోగ్రాం పేరిట ఏర్పాటైన పర్స్-హిస్ కోహార్ట్ స్టడీ మూడవ విడత కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం ప్రారంభించారు. ఈ పరిశోధనలు కాంచీపురం జిల్లాలో కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ కార్డియాక్ కేర్ సెంటర్ చైర్మన్, డైరెక్టర్ ఎస్.తనికాచలం పరిశోధనలు ద్వారా హృదయ వ్యాధులకు సంబంధించి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఆరోగ్య పరిరక్షణ పథకాలు చేపట్టే వీలుందని అన్నారు.రాష్ట్రంలో వైద్య పరంగా అనేక సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి కరుణానిధి అమలు చేస్తున్నారని అన్నారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో యుపిఎ చైర్‌పర్సన్ సోనియాగాంధీ కరుణానిధి వైద్య బీమా పథకం గురించి ప్రస్తావించారని, జాతీయ స్థాయిలో అన్ని రాష్ట్రాలలో దీనిని అమలు పరిచేందుకు ఆసక్తి చూపుతున్నారని అన్నారు. రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి ఎం.ఆర్.కె. పన్నీర్‌సెల్వం మాట్లాడుతూ కళంజ్ఞర్ బీమా పథకం ద్వారా ఇప్పటివరకు 36 వేల మంది లబ్ధిపొందారని అన్నారు. ఇందులో 1,024 మంది శ్రీరామచంద్రా వర్శిటీలో చికిత్సలు పొందారని తెలిపారు. ఇందులో 80 శాతం మంది గుండె శస్త్ర చికిత్సలు చేయించుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆరోగ్య శాఖా కార్యదర్శి సుబ్బురాజు మాట్లాడుతూ ప్రజలలో అవగాహనా లేమితో పలు వ్యాధులు సంక్రమిస్తున్నాయని, ప్రస్తుతం ఆధునిక జీవన శైలి కూడా ఇందుకు దోహదపడుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్‌కు వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఎస్. రంగస్వామి,




కార్డియాక్ కేర్ సెంటర్ చైర్మన్, డైరెక్టర్ డాక్టర్ ఎస్.తనికాచలం ఉపముఖ్యమంత్రి స్టాలిన్‌కు జ్ఞాపికను అందజేస్తున్న దృశ్యం

చాన్సలర్ వి.ఆర్.వెంకటాచలం ప్రొఫెసర్ ఎస్. తనికాచలం, ఎన్ఐఇ డైరెక్టర్ డాక్టర్ వి.కుమారస్వామి, డాక్టర్ జిజె సదానందం, ఐసిఎంఆర్ సీనియర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ కె.సత్యనారాయణ, ప్రొఫెసర్ త్యాగరాజన్, ప్రొఫెసర్ కె.వి .సోమసుందరం తదితరులు పాల్గొన్నారు.